క్లుప్తంగా

నూతన కార్యవర్గం ఎన్నిక

భువనగిరి : బిల్డర్స్ అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గాన్ని మంగళవారం హైదరాబాద్‌లోని రాష్ట్ర బిల్డర్స్ అసోసియేషన్ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అసోసియేషన్ అధ్యక్షుడిగా అయితగోని శ్రీనివాస్‌గౌడ్, ఉపాధ్యక్షుడిగా సూదగాని మల్లేష్‌గౌడ్‌లను ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో ఎడ్ల సత్తిరెడ్డి, సోమ శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రామ్ రెడ్డి పాల్గొన్నారు.

29న ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో ఏర్పాటు చేసిన మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు విగ్రహాన్ని ఈ నెల 29న ఆవిష్కరించనున్నట్లు టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ యాతాకుల అంజయ్య, రాష్ట్ర నాయకుడు రాపోలు నర్సింహ తాళ్లపల్లి సత్తిరెడ్డి తెలిపారు. విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్లను మంగళవారం స్థానిక నాయకులతో కలిసి వారు పరిశీలించారు.కార్యక్రమంలో నీల యాదయ్య, పోచబోయిన నర్సింహ, బర్ల నర్సింహ, గంజి రంగయ్య, పోచబోయిన మల్లేశం, నకిరేకంటి గణేష్, కాట్రేగు సంజీవ, తాటిపాముల రాజు, మల్లేశం, కుర్మ మహేందర్, కె.కిరణ్, గణేష్‌నాయక్ పాల్గొన్నారు.

సంతకాల సేకరణ

భువనగిరిటౌన్ : పోలీసు నియామకాల్లో జరిగిన తప్పిదాలపై తక్షణమే విచారణ జరిపించాలని, హైకోర్టు తీర్పును అమలు చేయాలని డిమాండ్ చేస్తూ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం సంతకాల సేకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బర్రె జహంగీర్, నాయకులు ఏనగండ్ల సుధాకర్, ముచ్చాల మనోజ్, పూజిత, వినయ్, వాసుదేవ్ పాల్గొన్నారు.

రికార్డుల పరిశీలన

మోటకొండూర్: మండల పరిషత్ కార్యాలయాన్ని మంగళవారం డిప్యూటీ డీసీఓ శ్రీనివాస్‌రావు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయానికి సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ వీరస్వామి, సూపరింటెండెంట్ యశోద, జయశ్రీ, సుధాకర్‌చారి తదితరులు ఉన్నారు.

‘నాయీబ్రాహ్మణులకు అండగా ఉంటా’

యాదగిరిగుట్ట రూరల్: నాయీ బ్రాహ్మణులకు అండగా ఉంటామని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీర్ల అయిలయ్య అన్నారు. మండలంలోని తాళ్లగూడెం గ్రామంలోని నాయీబ్రాహ్మణులకు మంగళవారం షేవింగ్, కటింగ్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ చీర శ్రీశైలం, మండల పార్టీ అధ్యక్షులు కానుగు బాలరాజ్ గౌడ్, కో ఆప్షన్ సభ్యుడు యాకూబ్, నాయి బ్రాహ్మణుల సంఘం అధ్యక్షులు ప్రకాశ్, సొన్నాయిల రమేష్, నర్సింహులు, జంపాల రాము, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

బోధనోపకరణాలు అందజేత



బోధనోపకరాలు అందజేస్తున్న డీఈఓ

భువనగిరి : జిల్లాలోని ఐఈఆర్సీ కేంద్రాల్లోని ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు జాతీయ మేధో దివ్యాంగ వ్యక్తుల సాధికారత సంస్థ సమకూర్చిన బోధనోపకరణాలను మంగళవారం డీఈఓ నారాయణరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ డాక్టర్ బి వీ రామ్‌కుమార్, సమ్మయ్య, జిల్లా కో ఆర్డినేటర్ కె జోసెఫ్, ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి,ప్రధానోపాధ్యాయులు భాస్కర్,ఐఈఆర్‌పీలు కిరణ్, బాస్కర్, ఎస్తేర్‌రాణి, సుజాత పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్ పెంచాలని వినతి

భువనగిరిటౌన్ : పెరిగిన ధరలకు అనుగుణంగా విద్యార్థుల స్కాలర్‌షిప్ పెంచాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు రావుల రాజు డిమాండ్ చేశారు. మంగళవారం బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ నాగేశ్వరాచారికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో కునూరు నర్సింహాగౌడ్, నాయకులు పాక రమేష్, బాలకృష్ణ, మహేష్, రాందేవ్‌బాబా, సంతోష్, లక్ష్మణ్, కరీం తదితరులు పాల్గొన్నారు.

గురుకులాలను వినియోగించుకోవాలి

భువనగిరిటౌన్ : మైనార్టీ గురుకులాలను వినియోగించుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ ఇన్‌చార్జ్ అధికారి యాదయ్య కోరారు. భువనగిరి పట్టణంలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో మంగళవారం పేరెంట్స్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023- 24 విద్యా సంవత్సరానికిగాను నిర్వహిస్తున్న ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైందని తెలిపారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ శేఖ్ హమీద్‌పాషా, ప్రిన్సిపాల్, మైనార్టీలు పాల్గొన్నారు.

గాయత్రి దేవి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం

భువనగిరి : పట్టణంలోని అండాళ్‌నగర్‌లో త్రిశక్తి మహా గాయత్రి దేవి విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమంలో గాయత్రి ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల వెంకటేశ్వర్‌రావు, అధ్యక్షులు డాక్టర్ రాధాకృష్ణమూర్తి, శ్యాంసుందర్‌రావు, రమేష్, కిషన్‌రావు, శ్రీనివాస్, సాకేత్ శర్మ పాల్గొన్నారు.

‘డబుల్’ ఇళ్లు పూర్తయ్యేనా!

- మండలానికి 50ఇళ్లు మంజూరు
- పునాది దశలోనే నిలిచిన నిర్మాణాలు
- నిరుపేదలకు తప్పని ఎదురుచూపులు



పునాది దశలో నిలిచిన పనులు

రాజాపేట : పేదోడి సొంతింటి కల.. కలగానే మిగులుతోంది. ఇల్లు లేని పేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తామని సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీ నేరవేరడం లేదు. మండలంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణ పథకం ఒక అడుగు ముం దుకు రెండు అడుగులు వెనక్కి అన్నట్లుగా సాగుతుండడంతో డబుల్ బెడ్ రూం ఇళ్లు వస్తాయని ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు నిరీక్షణ తప్పడం లేదు. పూరిగుడిసెల్లో, కిరాయి ఇళ్లలోనే మగ్గుతున్న పేదలు రెండు పడకల ఇళ్ల కోసం ఏళ్లతరబడి ఎదురుచూడాల్సిన పరిస్థితి నెలకొంది.

పునాదులకే పరిమితం..

పేద, మధ్య తరగతి ప్రజలకు సొంతింటి కల నెరవేర్చేందుకు ప్రభుత్వం మండలాని 50డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను మంజూరు చేసింది. ఇందులో భాగంగా రాజాపేటలో సర్వే నంబర్ 74లో 50 డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం స్థలం కేటాయించింది. కాగా డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభించి రెండేళ్ల ఏళ్లు గడుస్తున్నా వీటి నిర్మాణం మాత్రం పూర్తి కావడం లేదు. ఇప్పటికీ ఇంకా పునాది దశలోనే ఉన్నాయి. ఇదిలా ఉండగా రఘునాథపురంలో సర్వే నంబర్ 316లో ప్రభుత్వం మరో 50 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణం కోసం అధికారులు ప్రతిపాదనలు చేశారు. కాగా ఆ స్థలంలో ఇళ్ల నిర్మాణం చేయొద్దని గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేయడంతో ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టలేదు.

ఇళ్లు నిర్మించి ఇవ్వాలి

మేము నివాసం ఉంటున్న పూరిల్లు వర్షానికి ఎప్పుడు కూలుతుందోనని భయం భయంగా బతుకు వెళ్లదిస్తున్నాం. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు వస్తుందని ఎదురు చూస్తున్నాం. ప్రభుత్వం త్వరగా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరుతున్నాం.



–శ్రీరాముల యశోద, రాజాపేట

త్వరలో పనులు పూర్తి చేయిస్తాం

డబుల్ బెడ్రూమ్ ఇళ్ల నిర్మాణ పనులు చేపట్టేందుకు కాంట్రాక్టర్ ముందుకు రావడం లేదు. త్వరలో పనులు పూర్తి చేయిస్తాం. డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం కానిచోట ప్రభుత్వం సొంత ఇంటి నిర్మాణం కోసం ప్రత్యేక నిధులు లబ్ధిదారులకే ఇస్తోంది.

– నాగలక్ష్మి, సూపరింటెండెంట్

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



ఆత్మకూరు(ఎం) : కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం

ఆత్మకూరు(ఎం): ప్రభుత్వం చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ జన్నాయికోడె నగేష్, ఎంపీటీసీ యాస కవితాఇంద్రారెడ్డి, ఎంపీడీఓ బండారు యాదగిరి, వాత్సల్య, యాస లక్ష్మారెడ్డి, ఉప సర్పంచ్ నవ్య, యాదగిరి పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని మీదితండాలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని మంగళవారం ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బీమ్లానాయక్, సర్పంచ్ జయమ్మవెంకటేష్, ఉప సర్పంచ్ పాండు, పీహెచ్‌సీ వైద్యులు ఇందిర తదితరులు పాల్గొన్నారు.

వలిగొండ : మండలంలోని మాందాపురంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఎంపీపీ నూతి రమేష్ మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సోలిపురం సాగర్ రెడ్డి, బోల్ల లలిత, బోడ లక్ష్మమ్మ, ఎంపీటీసీ మోటె నర్సింహ, వైద్యాధికారులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో జిల్లాకు ప్రాధాన్యం ఇవ్వాలి

భువనగిరిటౌన్ : ఫిబ్రవరిలో ప్రవేశపెట్టే కేంద్ర, రాష్ట్ర బడ్జెట్‌లో జిల్లా అభివృద్ధికి సమృద్ధిగా నిధులు కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్ డిమాండ్ చేశారు. మంగళవారం భువనగిరిలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించిన ఆ పార్టీ జిల్లా కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గతంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడ్జెట్‌లో జిల్లా అభివృద్ధికి నిధులు కేటాయించడంలో మొండి చేయి చూపారని ఆరోపించారు. సమావేశంలో నర్సింహ, అనురాధ, నర్సింహులు, బాలరాజు, మల్లేశం, నర్సిరెడ్డి, చంద్రారెడ్డి ఉన్నారు.

వైభవంగా మార్కండేశ్వర స్వామి డోలారోహణం



భూదాన్‌పోచంపల్లి : డోలారోహణం నిర్వహిస్తున్న భక్తులు



భువనగిరి : పూజలు చేస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని శ్రీమార్కండేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ మార్కండేశ్వర స్వామి డోలారోహణం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. అనంతరం స్వామివారికి లక్ష పుష్పార్చన చేశారు. ఉదయం సుప్రభాత సేవ, పంచామృతస్నానం, అష్టోత్తర శతనామావళి నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మిశ్రీనివాస్, దేవాలయ కమిటీ చైర్మన్ బడుగు చండీకేశ్వర్, వరలక్ష్మి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ ఉపాధ్యక్షుడు భోగ చంద్రశేఖర్, కార్యదర్శి రుద్ర బాలరాజు, కోశాధికారి రాజారమేశ్, ధర్మకర్తలు భారత బాలరత్నం, మంగళపల్లి రమేశ్, పాలాది యాదగిరి, సీత కృష్ణ, బోనగిరి యాదగిరి, సిద్దిరాములు, గోలి యాదగిరి, గుండు బాల్‌నర్సింహ, కర్నాటి భార్గవి, ఎలగందుల రాజ్యలక్ష్మి, సీత వరమ్మ, పట్నం పారిజాత పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని రామన్నపేట, వెల్లంకి గ్రామాల్లో శ్రీ శివభక్త మార్కండేయ జయంతి ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వెల్లంకి శివాలయంలో భక్త మార్కండేయ స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించి పట్టువస్త్రాలతో అలంకరించారు. రామన్నపేటలో మార్కండేయ చిత్రపటం వద్ద భక్తులు పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ వనం సత్తయ్య, పూజారీ విద్యాసాగరశర్మ, రామన్నపేట పద్మశాలీసంఘం అధ్యక్షుడు రచ్చ యాదగిరి, నాగభూషణం, యాదగిరి, బోడ సుదర్శన్, సంగిశెట్టి నారాయణ, మురళీ, మహేశ్వరం అశోక్, దొంత యాదగిరి, రమేష్, సత్తయ్య, వేణు, ధనుంజయ, జగన్, అంబదాస్ పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని శ్రీ మార్కండేయ స్వామి దేవాలయంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం శ్రీ మార్కండేయ స్వామి జయంతి వేడుకలను నిర్వహించారు. పద్మ బ్రాహ్మణ పురోహితులు ఏలూరి మత్స్యగిరి, మహేశ్వరం నాగరాజులు మార్కండేయ స్వామి చిత్రపటానికి పూల మాలలు వేసి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో శివ భక్త మార్కండేయ స్వామి ఆలయ ట్రస్టు చైర్మన్ పోచం నారాయణ, పద్మశాలి సంఘం మండల అధ్యక్షుడు మహేశ్వరం వెంకటేశ్వర్లు, భిక్షపతి, లక్ష్మీనర్సయ్య, రాములు, కన్నయ్య, రాములు, ధనమ్మ, మంచె గోవర్ధన్, యాదగిరి, ప్రసాద్, వెంకన్న, చంద్రమౌళి, సోమయ్య, కనకసేన, గోపయ్య పాల్గొన్నారు.

రాజాపేట : మండంలోని రఘునాథపురం, రాజాపేట, బేగంపేట, బొందుగుల, రేణికుంట తదితర గ్రామాల్లో మంగళవారం భక్తమార్కండేయ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ భక్తమార్కండేయ చిత్రపటం వద్ద పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు ఆడెపు ఈశ్వరమ్మ శ్రీశైలం, గాడిపల్లి శ్రవణ్, పద్మశాలీ సంఘం అధ్యక్షుడు బొద్దుల వెంకటేశం, లక్ష్మీనారాయణ, కటుకం వెంకటేశం, హరినాథ్, నారాయణ, పొట్టబత్తిని వెంకటేశం, గణేష్, శ్రీనివాస్, ఉపేందర్, చిరంజీవులు, బింగి పాండు, రమేష్, సిద్దిరాములు, నర్సింగరావు, చిన్నవెంకటేశం పాల్గొన్నారు.

మార్కండేయ స్వామి శోభయాత్ర

భువనగిరి : పట్టణంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మార్కండేయ స్వామి శోభయాత్రను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్బన్ కాలనీ నుంచి వ
మహిళలు బోనాలతో ఊరేగింపు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి, డీసీసీ అధ్యక్షుడు కుంభం అనిల్‌కుమార్‌రెడ్డిలు వేర్వేరుగా పాల్గొని పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆంజనేయులు, నాయకులు తంగళ్లపల్లి రవికుమార్, వెంకటేశ్వర్లు, బింగి భిక్షపతి, శ్రీధర్, రాములు, లక్ష్మణ్, కుమార్, పద్మ, ఉమేష్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మరక్షణకు బాలికలు కరాటే శిక్షణ తీసుకోవాలి



భూదాన్‌పోచంపల్లి : కరాటే శిక్షణలో పాల్గొన్న విద్యార్థినులు



యాదగిరిగుట్టరూరల్ : కరాటే శిక్షణ తీసుకుంటున్న విద్యార్థినులు

వలిగొండ : బాలికలు తమ ఆత్మరక్షణ కోసం కరాటే శిక్షణ తీసుకోవాలని ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు హనీఫ్ అహ్మద్ అన్నారు. మంగళవారం మండలంలోని వర్కటపెల్లి ప్రభుత్వ పాఠశాలలో జాతీయ బాలికా దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆత్మరక్షణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ మీసాల శేఖర్, శ్రీనివాస్, మహేష్, సోంలా నాయక్, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

బాలికలు చదువులో రాణించాలి

బొమ్మలరామారం : బాలికలు చదువులో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి అన్నారు. మండలంలోని మల్యాల గ్రామంలో గల కేజీబీవీ పాఠశాలలో మంగళవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అనంతరం రామలింగంపల్లి ఎంపీటీసీ ఏర్వ హేమంత్ రెడ్డి రూ. 42 వేల విలువైన క్రీడా సామగ్రిని, తిమ్మాపూర్ ఎంపీటీసీ దీరావత్ శ్రీహరి నాయక్ రూ.13 వేల విలువైన గ్రీజర్‌లను పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ ఫక్కీరు రాజేందర్ రెడ్డి, జీసీడీఓ నిర్మలజ్యోతి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోలగొని వెంకటేష్ గౌడ్, మైలారం ఈశ్వర్ గౌడ్, మల్లేష్,పాఠశాల ప్రిన్సిపల్ అనిత పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం : మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ గురుకుల విద్యాలయంలో మంగళవారం అంతర్జాతీయ బాలిక దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అనంతరం కరాటే శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యాలయం ప్రత్యేకారి శివరంజిని పాల్గొన్నారు.

బాలికలకు ఆత్మరక్షణపై అవగాహన

గుండాల : అంతర్జాతీయ బాలికల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని పాచిల్ల గ్రామ కేజీ బీవీ విద్యార్థులకు మంగళవారం ఆత్మ రక్షణపై అ వగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్ఓ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని రాఘవాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో మంగళవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ వేషాధారణలతో అలరించారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో మంగళవారం జాతీయ బాలికా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షుడు సోలిపురం అరుణాఉపేందర్‌రెడ్డి పిల్లలకు స్వీట్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు శ్రీవాణి, జానకి పాల్గొన్నారు.

రామన్నపేట : బాలికలు చదువులో రాణించాలని సర్పంచ్ గోదాసు శిరీషాపృథ్వీరాజ్ అన్నారు. మంగళవారం రామన్నపేట బాలికల ఉన్నత పాఠశాలలో జాతీయ బాలిక దినోత్సవ వేడుకలను నిర్వహించారు. బాలికలతో కలిసి కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు జ్యోతీ, మాజీఎంపీటీసీ రోజాలింగం, సునీత, సుస్మిత, తాహేర్, సుజనకుమారి, వై.రజనీదేవి, సబిహాబేగం, లియాఖత్‌అలీ పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలో మంగళవారం జాతీయ బాలికల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ గంగదేవి జంగయ్య విద్యార్థినులకు కరాటేలో మెళకువలను నేర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఇందిరా, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని దాతర్‌పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం కరాటే శిక్షణను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఉదయశ్రీ మాట్లాడుతూ నెల రోజుల శిక్షణను విద్యార్థినులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో కోచ్ ఎండీ గౌస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చేనేతరంగంపై జీఎస్టీ రద్దుచేయాలి



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న పద్మశాలీ సంఘం నాయకులు

మోత్కూరు : చేనేత రంగంపై జీఎస్టీ పూర్తిగా రద్దు చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గంజి మురళీధర్ డిమాండ్ చేశారు. మోత్కూరు మున్సిపల్ పరిధిలోని పద్మశాలీ కాలనీలో చేనేత కార్మిక సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన న్యూఇయర్ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌లో రూ.1200 కోట్లు కేటాయించి చేనేత కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. చేనేత బీమా వయస్సుతో నిమిత్తం లేకుండా కార్మికులందరికీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, నాయకులు తాటి కరుణాకర్, పసునూరి నారాయణ, రేగోటి శ్రీను, రేగోటి సత్యనారాయణ, చిందం చంద్రమౌళి, పెండెం రాజారామ్, జంగయ్య తదితరులున్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి

భువనగిరి : పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో రూపొందించిన న్యూ ఇయర్ క్యాలెండర్‌ను మంగళవారం డీఈఓ నారాయణరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ అధ్యక్షుడు రాంమోహన్‌రావు, వెంకటయ్య, జోసెఫ్, ఎంఈఓ నాగవర్ధన్‌రెడ్డి, కిరణ్‌కుమార్, భాస్కర్, సుధామణి పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో..

ప్రభుత్వ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన న్యూఇయర్ క్యాలెండర్‌ను ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి మంగళవారం తన క్యాంప్ కార్యాలయ ఆవరణలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు పాశం కృష్ణమూర్తి, జోనల్ ఇన్‌చార్జ్ వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి శ్రవణ్, వెంకటేశ్వర్లు, అజీజ్, సుధాకర్, రేణుక, విజయ్, రజిత పాల్గొన్నారు.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న ఏబీవీపీ నాయకులు

భువనగిరి : పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌తో పాటు ఫీజు రియింబర్స్‌మెంట్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేస్తూ ఏబీవీపీ భువనగిరి శాఖ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ భువనగిరి నగర సంఘటన కార్యదర్శి సామల అఖిల్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వచ్చి తొమ్మిదేళ్లు గడుస్తున్న పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్‌ను విడుదల చేయక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. పెండింగ్‌లో ఉన్న రూ. 2200 కోట్ల స్కాలర్స్ షిప్, ఫీజు రియింబర్స్‌మెంట్‌ను విడుద చేసి, ప్రభుత్వ సాంఘిక సంక్షేమ హస్టళ్లో మౌలిక వసతులు కల్పించి, పాఠశాల విద్యలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ నాయ కులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కాంప్లెక్స్ ఎరువులు వాడొద్దు

బీబీనగర్ : పంట పొలాలకు కాంప్లెక్స్ ఎరువులు వాడొద్దని జిల్లా వ్యవసాయాధికారి అనురాధ రైతులకు సూచించారు. బీబీనగర్ మండలంలోని పడమటిసోమారం గ్రామంలో ఆమె మంగళవారం వరి పొలాలను పరిశీలించారు. ఈసందర్భంగా కాంప్లెక్స్ ఎరువుల వాడకం వల్ల కలిగే పంట నష్టాన్ని రైతులకు వివరించారు. ఆమె వెంట ఏఈఓ సునీత, ఆదర్శ రైతులు ఆల్వా లింగారెడ్డి, భాస్కర్‌రెడ్డి, రాజు, భారవి, శ్రీకాంత్ ఉన్నారు.

సస్య రక్షణ చర్యలు తీసుకోవాలి

చౌటుప్పల్ : వరిసాగులో సస్య రక్షణ చర్యలు తీసుకోవాలని ఏఓ ముత్యాల నాగరాజు తెలిపారు. మండల పరిధిలోని జైకేసారం గ్రామంలో మంగళవారం వరిపంట పొలాలను పరిశీలించారు. వరిలో ఆశించిన తెగులు నివారణకు తీసుకోవాలిస్న జాగ్రత్తలను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శంకరయ్య, రైతులు కిష్టయ్య, రమణారెడ్డి, కుమార్, వెంకటయ్య, మహేష్, లింగస్వామి, రాజు ఉన్నారు.

ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకోని దుకాణాలకు తాళాలు



దుకాణానికి తాళాలు వేస్తున్న మున్సిపల్ అధికారులు, సిబ్బంది

చౌటుప్పల్ : ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకోకుండా వ్యాపారాలు కొనసాగిస్తున్న పలు దుకాణాలను మున్సిపల్ అధికారులు మంగళవారం మూసివేయించారు. లైసెన్స్‌లు తీసుకోవాలని పలుమార్లు నోటీసులు జారీ చేసినా ఖాతరు చేయకుండా రోజువారీ వ్యాపారాలు సాగిస్తున్న చౌటుప్పల్ పట్టణంలోని సంగీత మొబైల్స్, బాలాజీ స్వీట్ హౌజ్ దుకాణాలకు తాళాలు వేశారు. లైసెన్స్‌లు తీసుకుంటేనే దుకాణాల తాళాలు అందజేస్తామని తెలిపారు. వ్యాపారులంతా ట్రేడ్ లైసెన్స్‌లు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ హనుమాన్‌ప్రసాద్, లింగయ్య, శ్యాంప్రసాద్, మల్లిఖార్జున్ తదితరులు ఉన్నారు.

అభ్యర్థుల ఎంపికకు ఇంటర్వ్యూలు

భువనగిరి : మైనార్టీ కార్పొరేషన్ రుణాల అభ్యర్థుల ఎంపికకు మంగళవారం పట్టణంలోని ఎంపీడీఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. రెండు యూనిట్ల కోసం 63 మంది దరఖాస్తులు చేసుకోగా 61 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నరేందర్‌రెడ్డి, బ్యాంకు మేనేజర్లు, ఫీల్డ్ అధికారులు పాల్గొన్నారు.

పాఠశాల విద్యుత్ బిల్లు చెల్లింపునకు సహకారం

చౌటుప్పల్ : మండల పరిధిలోని మందోళ్లగూడెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు తొలగిం చిన విద్యుత్ కనెక్షన్ పునరుద్ధరణకు గ్రామ మాజీ సర్పంచ్, మాజీ వార్డు మెంబర్లు సహ కారం అందించారు. 2018నుంచి పేరుకు పో యిన పాఠశాల విద్యుత్ బిల్లు బకాయి రూ. 32, 360లను మాజీ సర్పంచ్ నెట్టు యాదయ్య, మా జీ వార్డు సభ్యుడు తంగెళ్ల వెంకటేశం మంగళవారం పాఠశాల ఉపాధ్యాయులకు అందించారు. వా రిని పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

ఘనంగా ఎంపీ రవిచంద్ర జన్మదిన వేడుకలు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని అమ్మనాన్న అనాథాశ్రమంలో రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర తన జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు. అనాథలకు భోజనం వడ్డించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్, సింగిల్‌విండో చైర్మన్లు వెన్‌రెడ్డి రాజు, చింతల దామోదర్‌రెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్లు ఎండి.బాబాషరీఫ్, బండమీది మల్లేష్, ఆలె నాగరాజు, కె.లింగస్వామి, నారాయణపురం జెడ్పీటీసీ వీరమళ్ల భానుమతి, సర్పంచ్ అలివేలు, పరమేష్, స్వామి ఉన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎంపీ వద్దిరాజు రవిచంద్ర

సంక్షిప్త సమాచారం

చిప్పలపల్లి యాదయ్యకు నివాళి

మోత్కూరు : మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరానగర్ కాలనీకి చెందిన చిప్పలపల్లి యాదయ్య (71) అనారోగ్యంతో మృతి చెందారు. యాదాద్రి జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మెంబర్ దాసరి తిరుమలేష్ మంగళవారం యాదయ్య మృత దేహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట దాసరి నరేష్, జిట్ట సాయికుమార్, దాసరి నవీన్, జంగ శేఖర్, నర్సింహ, భిక్షం, రామచంద్రు, నాగరాజు, ప్రశాంత్, ఎలేందర్, రాంబాబు ఉన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

ఆలేరురూరల్ : మండలంలోని శారాజీపేట గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న ఖాలీద్ కు రూ.60 వేలు, మల్లేష్‌కు రూ. 50 వేల చొప్పున మంజూరైన చెక్కులను సర్పంచ్ బండ పద్మపర్వతాలు, ఉప సర్పంచ్ కంతి మహేందర్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బండ మహేందర్, శ్రీదర్, రవి, శ్రీనివాస్, కుమార్, రవీందర్, ఆంజనేయులు, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశాన్ని జయప్రదం చేయాలి

వలిగొండ : ఈ నెల 29న నిర్వహించనున్న తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఉద్యకారుల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు సంగిశెట్టి కిష్టఫర్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఉద్యమకారుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట జనార్ధన్, పెద్దగోని రమేష్ గౌడ్, నరసింహ, మల్లేష్, రవి పాల్గొన్నారు.

బహుమతుల అందజేత

ఆత్మకూరు(ఎం): మండలంలోని కూరెల్లలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన క్రీడా పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బీజేపీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి సహకారంతో బహుమతులను అందచేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనువాస్, బీజేపీ నాయకులు సూదగాని శ్రీహరి, కందుల సంతోష్, వడ్డెపల్లి సాయి, ఎర్కల హరికృష్ణ, ఉపాధ్యాయులు కడారి సతీష్‌కుమార్, అంజయ్య, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్ర లేఖనం పోటీలు

భువనగిరిటౌన్ : గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని పట్టణంలోని శ్రీనవభారత్ డిగ్రీ, పీజీ కళాశాల విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ భువనగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం చిత్ర లేఖనం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రైవేట్ పాఠశాలల జిల్లా అధ్యక్షుడు జలందర్‌రెడ్డి ప్రైన్సిపాల్ చిక్కా ప్రభాకర్‌గౌడ్, రాష్ట్ర మాజీ అధ్యక్షులు కల్లూరి మలేశం, జిల్లా కార్యదర్శి వనం రాజు, నాయకులు ఈర్ల రాహుల్, శివ, రాజు, సాయి, వినయ్ ఉన్నారు.

28న అశోక్ లేలాండ్ వాహనానికి వేలం

ఆత్మకూరు(ఎం): ఈ నెల 28న మోత్కూరు ఎక్సైజ్ స్టేషన్ ఆవరణలో ఎక్సైజ్ పోలీసులు స్వాధీనం చేసుకున్న రూ. 1,75,000విలువ గల అశోక్ లేలాండ్ గూడ్స్ వాహనానికి వేలం నిర్వహించనున్నట్లు ఎక్సైజ్ ఎస్ఐ జ్యోతిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలం పాటలో పాల్గొను వారు నిర్ణయించిన ధరలో సగం చెల్లించి వేల పాటలో పాల్గొనాలని కోరారు.

ఇసుక దంపులు స్వాధీనం

వలిగొండ : మండలంలోని గోకారం మూసీ పరివాహక ప్రాంతంలో నిల్వ చేసిన ఇసుక దంపులను స్వాధీనం చేసుకున్నట్లు రెవెన్యూ అధికారి రాజేశ్వర్ మంగళవారం స్థానిక విలేకరులకు తెలిపారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

రామన్నపేట : విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీబలరాం, సర్పంచ్‌లు కాటిపల్లి సిద్దమ్మ, పిట్ట కృష్ణారెడ్డి అన్నారు. చిరుమర్తి చేయూత ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇటీవల నకిరేకల్‌లో నిర్వహించిన కబడ్డీ పోటీల్లో ప్రతిభ కనబరిచిన కక్కిరేణి, ఇంద్రపాలనగరం ఉన్నత పాఠశాలలకు చెందిన క్రీడాకారులకు చిరుమర్తి చేయూత ఫౌండేషన్ చైర్మన్ చిరుమర్తి మనోజ్ కుమార్ సమకూర్చిన నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు గర్దాసు విక్రం, కాటిపల్లి యాదయ్య, ఉపాధ్యాయులు నర్సింహ, రాజన్‌బాబు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

యాదాద్రి నుంచి పాదయాత్ర మొదలు పెట్టాలని వినతి

భువనగిరిటౌన్ : ఫిబ్రవరి 6నుంచి తలపెట్టనున్న హాత్ సే హాత్ జోడో యాత్రను యాదాద్రినుంచి మొదలు పెట్టాలని కోరుతూ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు చల్లగురుగుల రఘుబాబు మంగళవారం టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయం నుంచి పాదయాత్రను మొదలుపెట్టి రాష్ట్రంలో కాంగ్రెస్‌ను అధికారంలో తీసురావాలని కోరా రు.

డ్రైయినేజీ పనులకు శంకుస్థాపన

ఆలేరురూరల్ : మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో రూ.6లక్షలతో చేపట్టిన అండర్‌గ్రౌండ్ డ్రైయినేజీ నిర్మాణ పనులను మంగళవారం మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పుట్ట మల్లేషం, వైస్ చైర్మన్ మాధవి, కౌన్సిలర్ బేతిరాములు, మాజీ సర్పంచ్ దాసి సంతోష్, కుండె సంపత్, పూల శ్రవణ్, అంజన్‌కుమార్, వెంకటేష్, బింగి రవిలత, ఫయాజ్, అనిల్ పాల్గొన్నారు.